RNI NO.APTEL/2006/18110

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

# ప్రజాగళం

తెలుగు దినపత్రిక

నిజామాబాద్ | సంపుటి : 20 | సంచిక : 290 | పబ్లిషర్ : కొక్కు రవికుమార్ | మంగళవారం 8 - 9 - 2026 | పేజీలు : 4 | వెల : రూ. 1 - 00


### ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దు.. పోలీసులకు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు

**హైదరాబాద్,సెప్టెంబర్,07:**తెలంగాణ శాసనసభకు వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దని రాష్ట్ర పోలీసులను హైకోర్టు సోమవారం ఆదేశించింది. శాసనసభ్యులు ఏవైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఆ వ్యవహారాన్ని స్పీకర్ చూసుకుంటారని, పోలీసులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని న్యాయస్థానం స్పష్టం చేసింది. అసెంబ్లీ సమీపంలో సోమవారం ఉదయం చోటుచేసుకున్న పరిణామాలను పరిగణనలోకి తీసుకున్న ఉన్నత న్యాయస్థానం, ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉదంతంపై రాష్ట్ర హోం శాఖకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

### కల్తీ మద్యం తాగి.. బీజేపీ నేతతో సహా 12 మంది మృతి

భోపాల్: కల్తీ మద్యం తాగిన వారిలో బీజేపీ నేతతో సహా 12 మంది మరణించారు. మరో 54 మంది ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. కల్తీ మద్యం సేవించి మరణించిన వారి మృతదేహాలలో అధిక స్థాయిలో మిథనాల్ ఉన్నట్లు పోస్ట్‌మార్టం నివేదికల ద్వారా వెల్లడైంది. (ంజూబతీఆశీబం శ్రీఅనబశీతీ) మధ్యప్రదేశ్‌లోని సాగర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జిల్లాలోని బుండా-షాఘర్ ప్రాంతంతో పాటు ఘూఘర్, నౌరాజ్, బరాజ్, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పలువురు శనివారం రాత్రి మద్యం సేవించారు. ఆ తర్వాత వారు అస్వస్థతకు గురయ్యారు.

## అసెంబ్లీలో ఊహించని పరిణామం..

# కంటతడి పెట్టిన స్పీకర్ ప్రసాద్ కుమార్


**- తాతా మధు వ్యాఖ్యలపై సభలో తీవ్ర చర్చ- తాతా మధును డిస్మిస్ చేయాలని సీఎం డిమాండ్ -వ్యాఖ్యలను ఖండించిన బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డి-స్పీకర్ తల్లి ప్రస్తావనపై సీతక్క ఆవేదన**



**హైదరాబాద్,సెప్టెంబర్,07:**తెలంగాణ అసెంబ్లీలో సోమవారం అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. సభా కార్యకలాపాలు కొనసాగుతున్న సమయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీవ్ర భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు స్పీకర్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసినట్టు ఆరోపణలు రాగా, దీనిపై సభలో చర్చ జరుగుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఉదయం అసెంబ్లీ వెలుపల తాతా మధు చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఈ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు సభలో తీవ్రంగా స్పందించారు. స్పీకర్‌ను ఉద్దేశించి అభ్యంతరకరమైన భాషను ఉపయోగించడం చట్టసభల గౌరవాన్ని దెబ్బతీయడమేనని సీఎం అన్నారు. తాతా మధు శాసనమండలి సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సభాపతికి జరిగిన అవమానం సభ్య సమాజానికి జరిగిన అవమానమని రేవంత్ రెడ్డి అన్నారు. ఇలాంటి భాషను చట్టసభల్లో సహించకూడదని స్పష్టం చేశారు. బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కూడా తాతా మధు వ్యాఖ్యలను ఖండించారు. స్పీకర్‌పై అనుచిత భాష ఉపయోగించిన సభ్యుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశంపై చర్చ జరుగుతున్న సమయంలో ప్రసాద్ కుమార్ భావోద్వేగానికి గురయ్యారు. ఛైర్‌లో ఉండగానే కన్నీళ్లు పెట్టుకున్నారు. దీంతో సభలో ఒక్కసారిగా ఉద్విగ్న వాతావరణం నెలకొంది. మంత్రి సీతక్క కూడా ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. స్పీకర్ తల్లిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు బాధాకరం అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేస్తూ భావోద్వేగానికి గురయ్యారు. అణగారిన వర్గాల నుంచి వచ్చిన వ్యక్తులు అత్యున్నత పదవుల్లో ఉండటాన్ని కొందరు ఓర్వలేకపోతున్నారని బీఆర్ఎస్‌పై విమర్శలు చేశారు. తాతా మధును వెంటనే సస్పెండ్ చేయాలని, ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ క్షమాపణ చెప్పాలని కోరారు.

## స్పీకర్‌పై తాతా మధు వ్యాఖ్యలు..

# మంత్రి సీతక్క కంటతడి



హైదరాబాద్, సెప్టెంబర్ 7 : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. ఈ వ్యాఖ్యలపై తెలంగాణ మంత్రి సీతక్క కంటతడి పెట్టారు. స్పీకర్‌కు జరిగిన అవమానంపై మంత్రి మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల తీరు సభ్యసమాజం తలదించుకునే విధంగా ఉందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరు శాసనమండలి సభ్యులు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డి స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆగ్రహించారు. స్పీకర్‌పై దుర్మార్గంగా మాట్లాడారని మండిపడ్డారు. వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి క్షమాపణలు చెప్పాలని పట్టుబట్టారు. దళిత స్పీకర్‌ను అధ్యక్ష అని అనాల్సి వస్తోందని కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదని ఫైర్ అయ్యారు. కేసీఆర్.. గులాబీ పార్టీ సభ్యులకు ఏం సంస్కారం నేర్పి అసెంబ్లీకి పంపారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అంటేనే అహంకారంతో కూడిన పార్టీ అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఆధిపత్య భావజాలంతో నడుస్తోందని విమర్శించారు. గతంలో దళిత ఎమ్మెల్యేలను కేసీఆర్ కుటుంబం తిట్టిందని దుయ్యబట్టారు. అనుచిత వ్యాఖ్యలకు కేసీఆర్ కుటుంబం బ్రాండ్ అంబాసిడర్ అని సెటైర్లు గుప్పించారు. దళితులను లారీలు ఎక్కించి బీఆర్ఎస్ హయాంలో చంపించారని మంత్రి సీతక్క ఆరోపించారు. నిలువెత్తునా బీఆర్ఎస్‌లో దొర అహంకారం, దురాహంకారం ఉందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి రాజకీయ డ్రామాలు కావాలి.. కాని ప్రజా సంక్షేమం పట్టదా..? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ సభ్యులు సంస్కార హీనంగా మాట్లాడుతూ.. సీఎం సంస్కారం తో మాట్లాడాలని చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. స్పీకర్‌కు గులాబీ పార్టీ సభ్యులు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పులు కప్పిపుచ్చుకోవడం కోసం బీఆర్ఎస్ సభ్యులు కొత్త డ్రామాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే స్పీకర్‌కు క్షమాపణ చెప్పాలని పట్టుబట్టారు. వెంటనే తాతా మధు సభ్యత్వం రద్దు చేయాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు.

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు..

# కేసీఆర్ క్షమాపణ చెప్పాలి

### అసెంబ్లీలో సీఎం రేవంత్ డిమాండ్



**హైదరాబాద్,సెప్టెంబర్,07:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తాతా మధును తక్షణమే చట్టసభ నుంచి డిస్మిస్ చేయాలని శాసనమండలి ఛైర్మన్‌ను కోరారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసనసభలో సోమవారం మాట్లాడిన రేవంత్ రెడ్డి.. సభాపతి స్థానానికి ఎంతో గౌరవం ఉందన్నారు. బీఆర్ఎస్ సభ్యులను కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌కు పిలిపించి ఉసిగొల్పి పంపడం వల్లే ఆ పార్టీ నేతలు ఈ విధంగా వ్యవహరిస్తున్నారని రేవంత్ ఆరోపించారు. సభ్యుల హక్కులను కాపాడుతున్న స్పీకర్‌ను ఉద్దేశపూర్వకంగా అవమానించారని విమర్శించారు. స్పీకర్‌ను గౌరవించడం చట్టసభల కనీస సంప్రదాయమని చెప్పారు. సభాపతిపై అభ్యంతరకరమైన భాషను ఉపయోగిస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. ఇది స్పీకర్‌కు జరిగిన అవమానం మాత్రమే కాదని, సభలోని ప్రజాప్రతినిధులందరికీ జరిగిన అవమానమని అన్నారు. బీఆర్ఎస్ సభ్యులను కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌కు పిలిపించి ఉసిగొల్పి పంపడం వల్లే ఆ పార్టీ నేతలు ఈ విధంగా వ్యవహరిస్తున్నారని రేవంత్ ఆరోపించారు. సభ్యుల హక్కులను కాపాడుతున్న స్పీకర్‌ను ఉద్దేశపూర్వకంగా అవమానించారని విమర్శించారు. ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో సంయమనం పాటిస్తుందని, దాన్ని తమ చేతగానితనంగా భావించవద్దని హెచ్చరించారు. తన రాజకీయ జీవితంలో ఎన్నో సభలను చూశానని,చట్టసభల్లో ఇంత అభ్యంతరకరమైన భాషను ఎప్పుడూ చూడలేదని రేవంత్ అన్నారు. ఇలాంటి వైఖరిని క్షమిస్తూ పోతే ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రజలకు ఉన్న గౌరవం దెబ్బతింటుందని హెచ్చరించారు. మరోవైపు బీజేపీపైనా సీఎం విమర్శలు చేశారు. బీఆర్ఎస్ నేతలను కాపాడేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ)లో నిర్ణయం తీసుకున్న తర్వాతే బీజేపీ లేవనెత్తిన అంశాలపై చర్చిస్తామని రేవంత్ స్పష్టం చేశారు.

## తెలంగాణలో రాజకీయ వేడి..

# హౌస్ అరెస్టులపై బీజేపీ ఆగ్రహం

**- అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన బీజేపీ- రాష్ట్రవ్యాప్తంగా పలువురు నేతల హౌస్ అరెస్ట్- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలే ప్రధాన డిమాండ్-ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామంటున్న కమలదళం**



**హైదరాబాద్,సెప్టెంబర్,07:**తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందే రాష్ట్రంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. అసెంబ్లీ ముట్టడికి బీజేపీ పిలుపునివ్వడంతో పోలీసులు అప్రమత్తమై పలువురు కీలక నేతలను గృహనిర్బంధం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ శ్రేణుల అరెస్టులతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, 22ఏ జాబితా నుంచి ప్రైవేటు భూములను తొలగించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఈ ఆందోళనకు పిలుపునిచ్చింది. 'ఫీజు బకాయి-బీజేపీ లడాయి'లో భాగంగా 'చలో ఇందిరాపార్క్' కార్యక్రమానికి ఆ పార్టీ రాష్ట్ర నాయకులు ఎన్. రామచందర్ రావు పిలుపునిచ్చారు. అయితే, ఈ కార్యక్రమానికి పోలీసులు అనుమతి నిరాకరించారు. అనుమతి లేనప్పటికీ అసెంబ్లీ ముట్టడికి బీజేపీ శ్రేణులు సిద్ధమవడంతో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. హైదరాబాద్‌తో పాటు ఖమ్మం తదితర జిల్లాల్లో బీజేపీ, ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా అసెంబ్లీ పరిసరాల్లో భారీగా పోలీసు బలగాలను మోహరించారు. అసెంబ్లీ సమావేశాల వేళ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను సభ లోపల, వెలుపల ఎండగడతామని బీజేపీ నేతలు స్పష్టం చేస్తున్నారు. శాంతియుత నిరసనలను కూడా ప్రభుత్వం అణచివేస్తోందని, ముందస్తు అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని వారు ఆరోపిస్తున్నారు.

## ఢిల్లీలో ఘోర ప్రమాదం..


# వివాదాస్పద కమిషనర్ రాజీనామాకు డిమాండ్

**ఢిల్లీలో ఐదంతస్తుల హాస్టల్ భవనం కూలి ఏడుగురు విద్యార్థులు మృతి - అక్రమ నిర్మాణాలపై పర్యవేక్షణ వైఫల్య మంటూ తీవ్ర విమర్శలు - ఎంసీడీ కమిషనర్ సంజీవ్ ఖిర్వార్ రాజీనామా చేయాలని డిమాండ్ - గతంలో కుక్క వాకింగ్ వివాదంలో చిక్కుకున్న అధికారి ఈయనే - తాజా ఘటనతో మరోసారి వార్తల్లో నిలిచిన సంజీవ్ ఖిర్వార్**



**న్యూఢిల్లీ,సెప్టెంబర్,07:**దేశ రాజధాని ఢిల్లీలో ఆదివారం మధ్యాహ్నం విషాదం చోటుచేసుకుంది. ఓ ఐదంతస్తుల హాస్టల్ భవనం కుప్పకూలిన ఘటనలో ఏడుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనతో ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసీడీ) కమిషనర్, ఐఏఎస్ అధికారి సంజీవ్ ఖిర్వార్ మరోసారి తీవ్ర వివాదంలో చిక్కుకున్నారు. ఆయన తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. ఢిల్లీ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ సమీపంలోని సత్య నికేతన్ ప్రాంతంలో ఈ ప్రమాదం సంభవించింది. అక్కడ విద్యార్థుల హాస్టల్‌గా వినియోగిస్తున్న ఐదంతస్తుల భవనం బేస్‌మెంట్‌లో మరమ్మతు పనులు జరుగుతుండగా, అది ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు భవన పునాదులు బలహీనపడటమే ఈ ప్రమాదానికి ప్రాథమిక కారణమని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనతో నగరంలోని అక్రమ నిర్మాణాల అంశం మరోసారి చర్చనీయాంశమైంది. బహుళ అంతస్తుల భవనాల్లో భద్రతా ప్రమాణాలు పర్యవేక్షణలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో, ఎంసీడీ కమిషనర్‌గా ఉన్న సంజీవ్ ఖిర్వార్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. 1994 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి సంజీవ్ ఖిర్వార్ వివాదాల్లో చిక్కుకోవడం ఇది మొదటిసారి కాదు. గతంలో 2022లో ఆయన, ఆయన భార్య రింకూ దుగ్గా (మాజీ ఐఏఎస్) ఢిల్లీలోని త్యాగరాజ్ స్టేడియంను తమ పెంపుడు కుక్క వాకింగ్ కోసం వినియోగించుకున్నారనే ఆరోపణలు వచ్చాయి. వారి కోసం అథ్లెట్లను స్టేడియం నుంచి నిర్దేశిత సమయం కంటే ముందుగానే పంపించివేయడం వివాదాస్పదమైంది. ఆ వివాదం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వారిద్దరినీ వేర్వేరు సుదూర ప్రాంతాలకు బదిలీ చేసింది. ఖిర్వార్‌ను లడక్‌కు బదిలీ చేయగా, రింకూ దుగ్గా అనంతరం తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. అయితే, ఈ ఏడాది జనవరిలో ఖిర్వార్ తిరిగి ఢిల్లీకి చేరుకుని ఎంసీడీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. తాజాగా చోటుచేసుకున్న ఈ భవనం కూలిన ఘటనతో ఆయన పేరు మరోసారి వార్తల్లో నిలిచింది.

# యెమెన్‌లో మళ్లీ భగ్గుమన్న హింస.. నాలుగు రోజుల్లో 117 మంది బలి



యెమెన్:యెమెన్‌లో మళ్లీ హింస ప్రజ్వరిల్లింది. ప్రభుత్వ బలగాలకు, హౌతీ తిరుగుబాటుదారులకు మధ్య పశ్చిమ ప్రావిన్సులైన తాయిజ్, హోదైదాలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న భీకర ఘర్షణల్లో కనీసం 117 మంది మరణించారు. కొంతకాలంగా ప్రశాంతంగా ఉన్న యుద్ధ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కడంతో దేశంలో మళ్లీ పూర్తిస్థాయి యుద్ధం మొదలవుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. వైద్య అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, గురువారం నుంచి మొదలైన ఈ పోరులో 54 మంది ప్రభుత్వ సైనికులు ప్రాణాలు కోల్పోగా, అనేకమంది గాయపడ్డారు. అదే సమయంలో, హోదైదా ప్రావిన్సులోని హౌతీ అధీనంలో ఉన్న ఆసుపత్రుల సమాచారం ప్రకారం, 63 మంది హౌతీ సభ్యులు మరణించారు. దీంతో ఇరుపక్షాల మృతుల సంఖ్య 117కు చేరినట్లు వైద్య వర్గాలు ధ్రువీకరించాయి. వ్యూహాత్మకమైన బాబ్ అల్-మందబ్ జలసంధి సమీపంలో హౌతీలు పెద్ద ఎత్తున దాడులకు దిగడంతో ఈ ఘర్షణలు మొదలయ్యాయి. గత 24 గంటల్లో హౌతీలు కొన్ని ప్రాంతాల్లో వేగంగా ముందుకు చొచ్చుకురావడంతో, ప్రభుత్వ దళాలు వారిపై ఎదురుదాడికి దిగాయి. శుక్రవారం యెమెన్ ప్రభుత్వ యుద్ధ విమానాలు హోదైదా, తాయిజ్ ప్రావిన్సుల్లోని హౌతీల స్థావరాలపై వైమానిక దాడులు జరిపి భూతల దళాలకు మద్దతుగా నిలిచాయి. ప్రభుత్వ సైనిక అధికారి ఒకరు తెలిపిన వివరాల ప్రకారం, హౌతీలు స్వాధీనం చేసుకున్న కొన్ని కీలక స్థానాలను ప్రభుత్వ దళాలు మెరుపు వేగంతో జరిపిన ప్రతిదాడిలో తిరిగి చేజిక్కించుకున్నాయి. ఇటీవలి సంవత్సరాలలో పశ్చిమ యెమెన్‌లో ఇంతటి తీవ్రస్థాయిలో భూతల పోరాటం జరగడం ఇదే మొదటిసారని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# చెన్నైలో మలేషియా విమానం అత్యవసర ల్యాండింగ్.. 186 మంది సురక్షితం..!



మలేషియా ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం ఒకటి చెన్నైలో అత్యవసరంగా ల్యాండ్ అయింది. ఇంధనంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో అప్రమత్తమైన పైలట్లు వెంటనే చెన్నై విమానాశ్రయాన్ని సంప్రదించి.. అనుమతి లభించగానే సురక్షితంగా ల్యాండ్ చేశారు. అదృష్టవశాతూ విమానం ఎలాంటి ప్రమాదానికి గురవ్వలేదు. దాంతో.. అందులో ప్రయాణిస్తున్న 186 మంది, చైన్నై విమానాశ్రయ సిబ్బంది హమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నారు. మలేషియా విమానయాన సంస్థకు చెందిన విమానం సోమవారం అత్యవసరంగా చెన్నైలో ల్యాండ్ అయింది. 186 మంది ప్రయాణికులతో కౌలాలంపూర్ నుంచి చెన్నైకి బయల్దేరిన ఎంహెచ్156 గాల్లో ఉండగానే ఇంజిన్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. రెండో ఇంజిన్‌లో సమస్య ఏర్పడడంతో పైలట్లు వెంటనే చెన్నై ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌ను అప్రమత్తం చేశారు. సురక్షితం గా ల్యాండింగ్ చేసేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. దాంతో, చెన్నై విమానాశ్రయ అధికారులు హుటాహుటిన ఎమర్జెన్సీ సర్వీసులైన.. అంబులెన్స్, ఫైరింజన్లు,్ బృందాలను పిలిపించారు.

# సంపాదకీయం

## సమాజానికి చీడలా..డ్రగ్స్ మహమ్మారి !

ఉడ్తా పంజాబ్... పేరుతో ఆనాడు గోలగోల జరిగింది. పంజాబ్ మాదక ద్రవ్యాలకు నిలయంగా మారింది. అక్కడ యువత పెడదారి పడుతోందని దేశవ్యాప్తంగా ఆందోళన వెల్లువెత్తింది. దీనిపై సినిమాలు వచ్చాయి. ఇప్పుడు దేశంలో ఎక్కడో ఒకచోట మాదక ద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గంజాయి రవాణా, మాదక ద్రవ్యాల వినియోగం ఆందోళన కలిగిస్తోంది.గంజాయి మత్తులో అనేకానేక హత్యాచారాలు జరిగాయి. ఇటీవల మదనపల్లెలో ఓ దుండగులు బాలికను హత్యాచారం చేసిన సంగతి చూశాం. మద్యం, మత్తు పదార్థాలు సమాజాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నా పాలకులు పట్టించు కోవడం లేదు. కఠిన చర్యలు తీసుకోవడం లేదు. దీంతో గంజాయి బ్యాచ్‌లు రెచ్చి పోతున్నాయి. నిత్యం కాపలా కాసి పట్టుకుంటున్నా గంజాయి రవాణా ఆగడం లేదు. రేవ్ పార్టీలు, ఫామ్ హౌజ్ పార్టీల్లో డ్రగ్స్ విచ్చలవిడి వినియోగం మరింత ఆందోళన కలిగిస్తోంది. ప్రజాప్రతినిధులే డ్రగ్స్ స్వీకరిస్తే సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు. మొయినా బాద్ ఫామ్‌హౌజ్‌లో తెలంగాణ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, ఏలూరు ఎంపి పుట్టా మహేశ్‌లు పట్టుబడడం దారుణం కాక మరోటి కాదు. ఇలాంటి వారిని రాజకీయాల నుంచి తరిమేయాలి. ఇలాంటి వారిని ప్రజాజీవితానికి దూరం చేయాలి. మొగ్గలోనే తుంచే యాలి. ఇలాంటి వారు మళ్లీ రాజకీయ జీవితంలోకి రాకుండా కఠిన ఆంక్షలు విధించాలి. ఇలాంటి వారి వల్లనే నేర సామ్రాజ్యం విస్తరిస్తుంది. డ్రగ్స్ ఎంతటి దారుణానికైనా తెగించేలా చేస్తుంది. హైదరాబాద్ నగర శివార్లలోని మొయినాబాద్ అజీజ్ నగర్ లో గల మాజీ ఎంఎల్ఎ పైలట్ రోహిత్ రెడ్డి ఫాం హౌస్ లో జరిగిన డ్రగ్స్ పార్టీని ఈగల్, ఫోర్త్ సిటీ పోలీసులు గుట్టురట్టు చేయడం వెనుక భారీ ఆపరేషన్ కొనసాగింది. ఈ పార్టీలో ప్రముఖులు వున్నట్లు, ఇందులో డ్రగ్స్ వాడుతున్నట్లు సమాచారం అందుకున్న ఈగల్ పోలీసులు దీనిపై స్థానిక పోలీసుల సహకారంతో గత రాత్రి పది గంటల సమయంలో దాడులు చేయడం తెలిసిందే. ఈ సమయంలో అక్కడ ఒక మహిళతోపాటు 11 మంది వున్నారు. వీరంతా మద్యం మత్తులో వుండగా కొందరు డ్రగ్స్ సేవించినట్లు అనుమానాలు వుండడంతో అందరికి డ్రగ్స్ పరీక్షలు జరిపారు. ఇదే సమయంలో వాష్ రూం వద్ద చేతిలో ఎ32 కాలిబర్ రివాల్వరన్ను పట్టుకుని వుండగా అతన్ని పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. అతని పేరు నమిత్ శర్మగా తేలింది. ఇతని చేతిలో వున్న రివాల్వర్ జర్మనీలో తయారైనట్లు తేలింది. ఇతనికి సమీపంలో మరో వ్యక్తి ఖాళీ తూటా పట్టుకుని వుండగా అతన్ని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఇతన్ని సిల్వేరి శరత్‌కుమార్గా గుర్తించారు. ఇతని వద్ద 26 గ్రాముల కొకైన్, భారీగా మద్యం సీసాలు పట్టుబడ్డాయి. ఘటనా స్థలంలో తూటాతో పాటు మొత్తం 4 ఖాళీ తూటాలు లభ్యమయ్యాయి. రివాల్వర్ తోపాటు తూటాను, ఖాళీ తూటాలను పరీక్షల నిమిత్తం ఎఫ్ఎస్ఎల్‌కు పరీక్షల నిమి త్తం పంపారు. ఎక్కడో యూరప్, ఆఫ్రికా దేశాల్లో ఉన్న ఈ దురలవాటు మెల్లగా మనదేశంలోకి అడుగుపెట్టి ఆందోళనకు గురి చేస్తోంది. మెక్సికోలో డ్రగ్స్ మాఫియా డాన్ ఎలా నేర సామ్రాజ్యాన్ని స్థాపించాడో ఇటీవలే చూశాం. అతడిని ఎన్‌కౌంటర్ చేశరు. అలాగే ఇక్కడి నేరాలను కూడా ఆదిలోనే అదుపు చేయకపోతే సమాజానికి క్యాన్సర్‌లా పట్టిపీడిస్తుంది. 1980లో ఎల్మెంచో కాలిఫోర్నియాలో హెరాయిన్ సరఫరా చేస్తూ పోలీసులకు దొరికాడు. కొంతకాలం జైలుశిక్ష కూడా అను భవించాడు. తిరిగి మెక్సికోకి వచ్చాక కొన్నాళ్లు పోలీసుగా పనిచేశాడు. ఆపై అన్ని మెళకువలు తెలుసుకున్నాకదాన్ని వదిలిపెట్టి 2009లో తన డ్రగ్ మాఫియాకు ప్రాణం పోసాడు. అనూహ్యంగా ఆ ముఠా 2015లో 20 మంది పోలీసుల్ని తలలు నరికి చంపేసింది. అప్పట్నించిమెంచో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ జాబితాలోకి చేరి పోయాడు. ఎల్మెంచో వద్దనున్న ఆయుధ సంపత్తి అలాంటిలాంటిది కాదు. సాయుధ వాహనాలు, రాకెట్ లాంఛర్లు, భారీ ఎత్తున ఆయుధాలను కూడా మెక్సికో సైన్యం స్వాధీన పరుచుకొంది. అతని ముఠాలో ఉన్న వాళ్లంతా కిరాయి హంతకులుగా పేరుపడిన వారే. తనకు ఎదురు తిరిగిన ప్రభుత్వాధి కారుల్ని నిర్దాక్షిణ్యంగా చంపేవాడు. ఈ ముఠా మెక్సికో సైన్యానికి సవాల్‌గా మారింది. అతడి నేర సామ్రాజ్యాన్ని పెంచిపోషించిన వారెవరో అందరికీ తెలుసు. ఇది ప్రపంచానికి ఓ గుణపాఠం కావాలి. తెలంగాణ మాజీ న క్సలైట్ నయీమ్‌ను పెంచి పోషించిందెవరో అందరికీ తెలుసు. ఇలా నేరగాళ్లను ప్రోత్సహించడం వల్ల సమాజం ఛిద్రం కాగలదని గుర్తించాలి. అందుకే నేర స్వభావం ఉన్న వారికి ఏ రూపంలోనూ సకహరించ కూడదు. భారాస మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో పట్టుబడిన ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌తో పాటు అతని స్నేహితుడు నమిత్‌శర్మల మత్తు చరిత్ర కొత్త అనుమానాలు రేకెత్తి స్తోంది. మత్తు మందులు వాడే అలవాటు వీరికి గతంలోనూ ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. దిల్లీ వాసి నమిత్‌శర్మ, ఏలూరు ఎంపీ మహేశ్‌ల నుంచి సేకరించిన నమూనాల్లో ఇతర మాదకద్రవ్యాల అవశేషాలు కూడా లభించడమే ఇందుకు కారణమని చెబుతున్నారు. వాస్తవానికి తాజా కేసు దర్యాప్తుతో దీనికి సంబంధం లేకపోయినప్పటికీ మత్తు మందుల సరఫరా మూలాలను గుర్తించేందుకు అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతోనే పోలీసులు పాత విషయాలనూ తవ్వితీయబోతున్నారు. పార్టీలో తాము డ్రగ్స్ వాడలేదని నిందితులు తొలుత బుకాయించినప్పటికీ పోలీసుల పరీక్షల్లో మొత్తం 11 మందిలో ఆరుగురికి పాజిటివ్ వచ్చింది. ఇందులో నమిత్‌శర్మ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్, కొకైన్ ఆనవాళ్లు లభించాయి. పుట్టా మహేశ్ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్ ఆనవాళ్లు దొరికాయి. మిగతా నలుగురూ కొకైన్ వాడినట్లు తేలింది. పోలీసులు ప్రశ్నించినప్పుడు తాను సిమ్లా నుంచి కొకైన్ తీసుకొచ్చా నని బెంగళూరుకు చెందిన కౌషిక్ రవి వెల్లడించాడు. వారి సోదాల్లోనూ కొకైన్ మినహా ఇతరత్రా మత్తు మందులేవీ అక్కడ దొరకలేదు. కానీ, నమిత్‌శర్మ, పుట్టా మహేశ్‌ల నమూనాల్లో మాత్రం ఇతర మాదక ద్రవ్యాల ఆనవాళ్లు లభించాయి. వారిద్దరూ వీటిని జరిగిన పార్టీలో తీసుకున్నారా...? అంతకు ముందే వాడారా..? అనే వివరాలన్నీ తదుపరి దర్యాప్తులో వెల్లడవుతాయని పోలీసులు చెబుతున్నారు. వీటన్నింటినీ పరిశీలిస్తే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో చిక్కిన వారందరికీ కొంతకాలంగా మత్తుమందులు వాడే అలవాటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. పరీక్షలు చేసినపుడు ఆరుగురు డ్రగ్స్ వాడగా, అందులో ఐదుగురు కొకైన్ తీసుకున్నట్లు తేలింది. మొత్తంగా ఈ కేసుతో పాటు గతంలో పట్టుబడ్డ కేసులను కూడా విచారించాలి. అక్రమ సంపాదనకు అలవాటు పడ్డవారు డ్రగ్స్ పార్టీలకు అలవాటు పడుతున్నారు. తెలంగాణ లో గతంలో సినీ రంగాన్ని కూడా మాదకద్రవ్యాల కేసు ఓ కుదుపు కుదిపింది. కానీ ఆ కేసు ఆచూకీ లేకుండా పోయింది.

పబ్లిషర్ : కొక్కు రవికుమార్

# అధికారం ఒక పార్టీకి అంకితమా?

**- విధి నిర్వహణలో నిర్లక్ష్యం**

**- అధికారపార్టీకి అనుకూలంగా రాజకీయం -**

**కార్యదర్శి విది నిర్వహణపై స్థానిక ప్రజల ఆందోళన**

**- సమయపాలనలో జాప్యం**




**(నిఘానేత్రం) సెప్టెంబర్ 07** చిలుకూరు మండల ప్రతినిధి చిలుకూరు మండల కేంద్రం లో గల జానకినగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోండి: యం పిడి ఓ కు మాజీ జెడ్పీటీసీ భట్టు శివాజీ ఫిర్యాదు చేశారు.మండల పరిధిలోని జానకినగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి తన విధులను సక్రమంగా నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఆమెపై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మాజీగ్రాజ భట్టు శివాజీ డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో భాగంగా ఆయన చిలుకూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ని కలిసి లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించారు.ఫిర్యాదులో పేర్కొన్న ప్రధాన ఆరోపణలు: లి సమయపాలన కరవు: పంచాయతీ కార్యదర్శి క్రమబద్ధంగా, సకాలంలో కార్యాలయానికి రాకపోవడం వల్ల వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు గంటల తరబడి నిరీక్షిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లి ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం: గ్రామంలోని మౌలిక సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లినా ఏమాత్రం స్పందించడం లేదని, ప్రజా సమస్యలను పూర్తిగా పక్కనబెట్టారని ఆరోపించారు. లి అందుబాటులో లేకపోవడం: గ్రామంలో అభివృద్ధి పనులు కుంటుపడటమే కాకుండా, అత్యవసర సమయాల్లో ఫోన్ చేసినా లేదా వాట్సాప్ ద్వారా ఫిర్యాదులు పంపినా స్పందించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. లి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గడం: నగరం నుండి ఇక్కడకు నియమితులైన సదరు కార్యదర్శి, అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి వారు చెప్పినట్లే వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల సాధారణ ప్రజలు, సంక్షేమ పథకాల అర్హులైన లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా భట్టు శివాజీ మాట్లాడుతూ, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి తీరుపై ఉన్నతాధికారులు తక్షణమే సమగ్ర విచారణ జరిపించి, కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఎస్ఐఆర్ నోటీసుల జారీ, విచారణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

**- వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**




**నిజామాబాద్ సెప్టెంబర్ 07 ( ప్రజా గళం ప్రతినిధి )** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)లో భాగంగా అనామలీస్, నో మ్యాపింగ్ కేటగిరీలో గుర్తించిన ప్రతి ఓటరుకు నోటీసులు అందించి, పక్కాగా మార్గదర్శకాలను పాటిస్తూ పారదర్శకంగా విచారణ నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం హైదరాబాద్ నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసుల జారీ,



వాటి పంపిణీ, విచారణ ప్రక్రియపై జిల్లాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనామలీస్, నో మ్యాపింగ్ కేటగిరీలో గుర్తించిన ప్రతి ఓటరుకు నోటీసులు అందించిన అనంతరం సంబంధిత ఓటర్లకు విచారణకు తగిన సమయం కల్పించి, వారి వివరాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. విచారణ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రతి కేసుకు సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. నిర్ణీత గడువులోగా నోటీసుల పంపిణీ, విచారణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు ఈ సందర్భంగా నిర్మల్ కలెక్టరేట్ నుండి వీ.సీలో పాల్గొన్న జిల్లా పాలనాధికారి భవేష్ మిశ్రా మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిలో ఉందని, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరిస్తూ ఈ ప్రక్రియను కొనసాగిస్తున్నామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి దృష్టికి తెచ్చారు. నిర్ణీత గడువులోగా విచారణను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. నిజామాబాద్ కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవృత్తి హక్కుల సాధనకై న్యాయవాద పరిషత్ కృషి.....



**నిజామాబాద్,సెప్టెంబర్ 7,ప్రజాగళం:**న్యాయవాది పరిషత్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జిల్లా కోర్టు భవనంలోని బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారు కృష్ణానంద్ మాట్లాడుతూ న్యాయవాదుల వృత్తిపరమైన రక్షణకే న్యాయవాది పరిషత్ కృషి చేస్తుందని, చట్ట పరమైన సంస్కరణలకు ఆలోచన సంక్షేమకై దేశవ్యాప్తంగా పనిచేస్తున్న ఏకైక సంస్థ న్యాయవాద పరిస్థితి పేర్కొన్నారు, న్యాయవాదుల అభ్యున్నతి కై న్యాయవాదులందరు పరిషత్తో కలిసి రావాలని కోరారు , ఈ సందర్భంగా న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో న్యాయవాద సమాజంలో అఖిల భారతీయ అదివత్త పరిషత్ గా ప్రారంభమై రాష్ట్రంలో తెలంగాణ న్యాయవాద పరిషత్ ఆవిర్భవించి భారతీయ సంస్కృతి నైతిక విలువ వృత్తి గౌరవం సమాజ శ్రేయస్సు జాతీయ వాద దృక్పథం తో న్యాయవాద పరిషత్ న్యాయ రంగంలో పనిచేస్తుందని న్యాయవాదుల సంక్షేమం కోసం సమాజాభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా తమతో కలిసి పని చేయాలని ఆయన కోరారు కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్ సుభాష్ రెడ్డి న్యాయవాదులు ఎర్రం విఘ్నేష్ వసంత్ రావు మానిక్ రాజ్, ఆశ నారాయణ, బంటు వసంత్,సంతోష్ నాగ్,ఉదయ్ రోహన్ ,కార్తీక్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# బైక్ అదుపు తప్పి లిఫ్ట్ ఇరిగేషన్ ఆపరేటర్ మృతి



**నందిపేట్ సెప్టెంబర్ 7( ప్రజా గళం )** అడవి పంది అడ్డు రావడంతో దానిని తప్పించబోయ్ బైక్ అదుపుతప్పి ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన ఆదివారం సాయంత్రం సమయంలో జరిగింది.?మండల పరిధిలోని గంగాసముందర్ గ్రామానికి చెందిన మీర సకాలి ఉస్సన్న (45) అనే వ్యక్తి బైక్ ప్రమాదంలో తీవ్ర గాయాలై మృతి చెందినట్లు నందిపేట్ పోలీసులు తెలిపారు.మృతుడు ఉస్సన్న గత 8 నెలలుగా మారంపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ హౌస్ వద్ద ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. రోజూలాగే ఈ నెల 6వ తేదీన ఉదయం తన టీవీఎస్ మోటార్ సైకిల్ (ఋ్రా01–ూజు–1309) పై పంప్ హౌస్‌కు వెళ్లాడు. నిన్న సాయంత్రం 4:00 గంటలకు విధి నిర్వహణ ముగించుకుని తిరిగి ఇంటికి వస్తుండగా, లిఫ్ట్ రోడ్ గుట్ట (కొండ) ప్రాంతంలో ఎదురుగా అడవి పంది అడ్డురావడంతో వాహనం అదుపుతప్పి మట్టిరోడ్డుపై కిందపడిపోయాడు.?ఈ ప్రమాదంలో ముఖానికి తీవ్ర గాయాలై ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్థుడు మైస సంతోష్ ఇచ్చిన సమాచారంతో మృతుడి మేనల్లుడు మీర అనిల్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి ఘటన స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని గుర్తించాడు. అనిల్ కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని, చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఈ మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని ఫిర్యాదుదారు పేర్కొన్నారు.

# మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం

**- విద్యార్థుల అవగాహన కార్యక్రమంలో నందిపేట ఎస్సై వినయ్.**

**నందిపేట్, సెప్టెంబర్ 7( ప్రజాగళం )** మత్తు పదార్థాలకు బానిసలుగా మారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని నందిపేట ఎస్సై వినయ్ సూచించారు.నందిపేట్ మండల కేంద్రంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో నందిపేట్ పోలీసులు, ఈగల్ టీం ఆధ్వర్యంలో సోమవారం డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందిపేట్ ఎస్సై వినయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, నందిపేట్ లోని ప్రైవేట్ స్కూల్స్, గవర్నమెంట్ స్కూల్స్ కు సంబంధించిన 7 వ తరగతి నుండి




పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు యాంటీ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాల గురించి వివరించారు.ఈ సందర్భంగా మత్తు పదార్థాల వల్ల జరిగే నష్టాల గురించి వీడియోను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ఈగల్ టీం సిబ్బంది, మండలంలోని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధురాలి చెవులు కోసి చెవికమ్మలు చోరీ

నిజామాబాద్ క్రైం,సెప్టెంబర్ 7 (ప్రజాగళం)ఇంట్లో ఒంటరిగా ఉంటున్న వృద్ధురాలి చెవులు కోసి చెవి కమ్మలు ఎత్తుకెళ్లిన దుండగుడు. బాధితురాలని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిం చారు.నగరంలోని బంగారు మైసమ్మ కాలనీలో ఓ వృద్ధురాలిపై దుండగుడు దాడి చేశాడు. ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి వృద్ధురాలి చెవులు కోసి బంగారు చెవి కమ్మలను లాక్కెళ్లాడు. ఆదివారం రాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది.బంగారు మైసమ్మ కాలనీలో అరుంధతి అనే వృద్ధురాలి నివాసం ఉంటుంది. నితిన్ అనే వ్యక్తి ఆమె ఇంట్లోకి ప్రవేశించాడు. చెవి కమ్మలు, రూ.500 ఇవ్వాలని బెదిరించడంతో వృద్ధురాలు చెవి కమ్మలు ఇవ్వడానికి నిరాకరించడంతో ఆ ఇంట్లో అందుబాటులో ఉన్న కత్తెరతో ఆమె చెవిని కోసి కమ్మలు లాక్కున్నాడు. అనంతరం గడ్డపారతో ఆమెపై దాడి చేశాడు.ఈ ఘటనలో అరుంధతి తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. వృద్ధురాలిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. నిందితుడిని మూడవ టౌన్? పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# యుపిఐ చెల్లింపులపై మళ్లీ మర్చంట్ ఛార్జీలు..?




యుపిఐ చెల్లింపులపై మళ్లీ మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండిఆర్) విధించాలని బిజెపి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్ సవరణ బిల్లును కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. దీంతో బ్యాంక్‌లు, ఫిన్‌టెక్ సంస్థలకు వ్యాపారులు కొత్తగా చార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం యుపిఐ లావాదేవీలపై వ్యాపారుల నుంచి ఎలాంటి ఎండిఆర్ వసూలు చేయడం లేదు. అయితే డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ నిర్వహణకు బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలకు స్థిరమైన ఆదాయం అవసరమనే డిమాండ్ నేపథ్యంలో ఈ మార్పులు తీసుకురానున్నారు. ప్రభుత్వం పరిశీలిస్తున్న ప్రతిపాదన ప్రకారం వార్షిక టర్నోవర్ రూ.1.5 కోట్లకు పైగా ఉన్న వ్యాపారులు చేసే రూ.2,000కు మించిన యుపిఐ లావాదేవీలపై 0.3 శాతం నుంచి 0.5 శాతం వరకు ఎండిఆర్ విధించే అవకాశం ఉందని తెలుస్తోంది. చిన్న వ్యాపారులు, వినియోగదారులకు మాత్రం మినహాయింపు ఉండే అవకాశాలు ఉన్నాయి. జులైలో యుపిఐ ద్వారా 2360 కోట్ల లావాదేవీలు నమోదవగా, వాటి మొత్తం విలువ రూ.29.9 లక్షల కోట్లకు చేరింది. ఫోన్‌పే, గూగుల్ పే, పేటియం వంటి సంస్థలు యుపిఐ మార్కెట్‌లో ఆధిపత్యం కొనసాగిస్తున్నాయి. బ్రోకరేజ్ సంస్థ జెఫరీస్ అంచనా ప్రకారం రూ.2,000కు పైబడిన లావాదేవీలు మొత్తం సంఖ్యలో కేవలం 4 శాతం ఉన్నాయి. వాటి విలువ మొత్తం వ్యాపార చెల్లింపుల్లో 67 శాతం ఉంటుందని అంచనా. అయితే డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ నిర్వహణకు బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలకు స్థిరమైన ఆదాయం అవసరమనే డిమాండ్ నేపథ్యంలో ఈ మార్పులు తీసుకురానున్నారు. ప్రభుత్వం పరిశీలిస్తున్న ప్రతిపాదన ప్రకారం వార్షిక టర్నోవర్ రూ.1.5 కోట్లకు పైగా ఉన్న వ్యాపారులు చేసే రూ.2,000కు మించిన యుపిఐ లావాదేవీలపై 0.3 శాతం నుంచి 0.5 శాతం వరకు ఎండిఆర్ విధించే అవకాశం ఉందని తెలుస్తోంది. చిన్న వ్యాపారులు, వినియోగదారులకు మాత్రం మినహాయింపు ఉండే అవకాశాలు ఉన్నాయి. జులైలో యుపిఐ ద్వారా 2360 కోట్ల లావాదేవీలు నమోదవగా, వాటి మొత్తం విలువ రూ.29.9 లక్షల కోట్లకు చేరింది. ప్రతిపాదిత ఎండిఆర్ అమల్లోకి వస్తే డిజిటల్ పేమెంట్స్ పరిశ్రమకు ఏటా రూ.5,000 కోట్ల నుంచి రూ.10,000 కోట్ల వరకు అదనపు ఆదాయం సమకూరే అవకాశం ఉందని తెలిపింది. అయితే ఛార్జీల శాతం, అమలు తేదీపై ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. పెద్ద మొత్తాల డిజిటల్ లావాదేవులపై కేంద్ర ప్రభుత్వం మెర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండిఆర్) రుసుంను మళ్లీ తీసుకొస్తే తాము లావాదేవీలను నిలిపివేస్తామని సగంపైగా ప్రజలు తెలిపారు. రూ.3,000 పైచిలుకు లావాదేవుల కోసం తాము యుపిఐ వాడకాన్ని నిలిపివేస్తామని 53 శాతం మంది వినియోగదారులు ప్రముఖ సర్వే సంస్థ లోకల్ సర్కిల్స్ నిర్వహించిన సర్వేలో అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా 322 జిల్లాల నుంచి 45,000 పైగా మంది నుంచి అభిప్రాయాలను సేకరించింది. రూ.3,000 కంటే ఎక్కువ విలువైన లావాదేవులపై ఎండిఆర్ విధిస్తే వారిలో 27 శాతం మంది క్రెడిట్ కార్డులకు, 14 శాతం మంది డెబిట్ కార్డులకు, మరో 12 శాతం మంది బ్యాంక్ బదిలీలు లేదా నగదు చెల్లింపులకు మారిపోతామని తెలిపినట్లు సర్వే వెల్లడించింది. అయితే వ్యాపారులే ఈ రుసుం భారాన్ని భరిస్తేనే తాము యథావిధిగా యుపిఐని వాడుతామని 18 శాతం మంది పేర్కొనగా.. తామే ఆ రుసుం చెల్లించాల్సి వచ్చినా యుపిఐని కొనసాగిస్తామని 12 శాతం మంది తెలిపారు.

# నిరుద్యోగ యువతకు పోలీస్ శాఖ అండ

## - 60 రోజుల ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన సీపీ సాయి చైతన్య
## - 200 మంది అభ్యర్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ




**నిజామాబాద్ క్రైమ్ సెప్టెంబర్ 7 (ప్రజాగళం )**నిరుద్యోగ యువతకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడించారు. పోలీస్ ఉద్యోగాలను లక్ష్యంగా చేసుకుని పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రీ–రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని గిరిరాజ్ ప్రభుత్వ కాలేజీ ఆడిటోరియం లో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సోమవారం ప్రారంభించారు. తెలంగాణ పోలీస్ శాఖలో కానిస్టేబుల్ , సబ్–ఇన్‌స్పెక్టర్ తదితర ఉద్యోగాలను సాధించాలనే లక్ష్యంతో ఉన్న నిరుద్యోగ యువతకు నాణ్యమైన శిక్షణ , సరైన మార్గదర్శకత్వం అందించడంతో పాటు పోటీ పరీక్షలను సమర్థవంతంగా ఎదుర్కొనే విధంగా వారిని తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రీ–రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమం 60 రోజుల పాటు కొనసాగుతుందని. హైదరాబాద్‌కు చెందిన భాగ్య కిరణ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు , నిపుణులచే అభ్యర్థులకు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహిం చబడతాయన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం నిజామాబాద్‌లోని గిరిరాజ్ కళాశాల ఆడిటోరియంలో కొనసాగుతుందన్నారు. శిక్షణలో భాగంగా పోలీస్ రిక్రూట్‌మెంట్ పోటీ పరీక్షలకు అవసరమైన వివిధ అంశాలపై అభ్యర్థులకు సమగ్ర అవగాహన కల్పించనున్నారు. పరీక్షలో ప్రశ్నలను వేగంగా , కచ్చితంగా పరిష్కరించే విధానం , సమయపాలన , పరీక్షా విధానం , ముఖ్యమైన అంశాలపై దృష్టి పెట్టడం వంటి అంశాల్లో నిపుణులచే మార్గదర్శకత్వం అందించనున్నారు. అలాగే అభ్యర్థుల్లో పరీక్షల పట్ల ఉన్న భయాన్ని తొలగించి , ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే విధంగా శిక్షణ అందించడంతో పాటు , నిరంతర సాధన ద్వారా పోటీ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రోత్సహించనున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు సరైన మార్గదర్శకత్వం అందించడం పోలీస్ శాఖ సామాజిక బాధ్యతలో భాగమని తెలిపారు. పోలీస్ ఉద్యోగాలను సాధించాలనే లక్ష్యంతో ఉన్న యువతకు ఆర్థిక భారం లేకుండా నాణ్యమైన శిక్షణ అందించాలనే ఉద్దేశంతో ఈ ఉచిత ప్రీ–రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ 60 రోజుల శిక్షణను ఎంతో విలువైన



అవకాశంగా భావించి, ప్రతిరోజూ క్రమం తప్పకుండా తరగతులకు హాజరై, అధ్యాపకులు సూచించే విధంగా కష్టపడి చదివి, నిరంతరం సాధన చేయాలని కమిషనర్ సూచించారు. కేవలం శిక్షణకు హాజరవడం మాత్రమే కాకుండా, ప్రతిరోజూ నేర్చుకున్న అంశాలను పునశ్చరణ చేసుకుంటూ, తమ బలహీనతలను గుర్తించి వాటిని అధిగమించేలా కృషి చేయాలని అన్నారు. పోలీస్ ఉద్యోగం సాధించాలనే స్పష్టమైన లక్ష్యంతో క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర శ్రమతో ముందుకు సాగితే విజయం తప్పకుండా సాధించవచ్చని అభ్యర్థులకు పోలీస్ కమిషనర్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గిరిరాజ్ కాలేజీ ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి , భాగ్య కిరణ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ భాగ్య కిరణ్ , నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ , సి.టి.సి ఎ. సి. పి లు ప్రకాష్ యాదవ్ , వెంకటేశ్వర్ రెడ్డి , శ్రీనివాస్ , రాజశేఖర్ , జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , వన్ టౌన్ ఎస్హెచ్ఓ రఘుపతి, నగర సిఐ శ్రీనివాస్ రాజ్ , నిజామాబాద్ రూరల్ సిఐ , శ్రీనివాస్ , మహిళా పోలీస్ స్టేషన్ సిఐ శ్రీలత , సిసిఆర్బి ఎస్ఐ వరప్రసాద్ రెడ్డి , త్రీ టౌన్ఎస్ఐ హరిబాబు , టౌన్ 6 ఎస్సై సందీప్ , టౌన్ 5ఎస్ఐ సునీల్ , సిసిఆర్బి ఎస్ఐ వెంకట్రావు, ఫాకల్టీ , విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లా..
# రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**ఆర్మూర్ సెప్టెంబర్ 7 (ప్రజాగళం)**డొంకేశ్వర్ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు దహనం చేశారు. టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ప్రజలను దర్శించి మాట్లాడుతూ,రేవంత్ రెడ్డి వెయ్యి రోజులలో పాలన రాక్షసయుగంగా మారిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రజా పాలన పిచ్చి తుగ్లక్ గా మారింది అన్నారు. ఇందిరమ్మ రాజ్యం కాదు ఇది పోలీసుల రాజ్యం అన్నారు. కాల్చడాలు కూల్చడాలు కేసులు పెట్టడాలే తప్ప అభివృద్ధి శూన్యమని విమర్శించారు. రాష్ట్ర డిజిపి సిపి ఆనందును బిఆర్ఎస్ పార్టీ పింక్ బుక్కులో ఎక్కించామన్నారు. ఆర్మూర్లో ఒకరు జోకర్ ఒకరు బ్రోకరు దేశం కోసం ధర్మం కోసం అని అంటాడే తప్ప నియోజకవర్గ అభివృద్ధి లేదన్నారు. కెసిఆర్ కాళ్లు మొక్కి డొంకేశ్వర్, ఆలూరు మండల కేంద్రాలను తెచ్చామన్నారు. రాబోయే ఎన్నికల్లో రేవంత్ రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజారామ్ యాదవ్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దాదాన్న గారి విటల్, లంకేశ్వర్ మండల టిఆర్ఎస్ అధ్యక్షులు నక్కల భూమేష్, నందిపేట్ మండల అధ్యక్షులు మాచర్ల సాగర్, వెల్మల్ రాజన్న కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల హక్కుల కోసం నిరంతర పోరాటం కొనసాగు తుంది....

## - ఎమ్మార్పిఎస్ జిల్లా ఇంచార్జ్ మాసాయిపేట యాదగిరి
## స్పష్టం....ఎమ్మార్పిఎస్,ఎంఎస్పిలను గ్రామ స్థాయిలో బలోపేతం చేసేందుకే
## నూతన కమిటీల నియామకం....మాసాయిపేట యాదగిరి వెల్లడి....

**ఎడపల్లి,సెప్టెంబర్ 7: (ప్రజా గళం)**ఎమ్మార్పిఎస్,మహాజన సోషలిస్ట్ పార్టీ(ఎంఎస్పీ)ను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు ఎడపల్లి మండలంలో నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎడపల్లి మండల కేంద్రంలోని సాటాపూ ర్ గేట్ వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండల స్థాయి నూతన కమిటీల ఎంపి క ప్రక్రియను చేపట్టారు. ఎమ్మార్పిఎస్ బోధన్ నియోజకవర్గ ఇన్చార్జ్ లసింగ్ గారి భూమయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కమిటీల ఎన్నిక ప్రక్రియలో ఎమ్మార్పిఎస్ జిల్లా ఇంచార్జ్ మాసాయిపేట యాదగిరి మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం నాయకులు,కార్యకర్తల సమక్షంలో నూతన కమిటీ లను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సంస్థను క్షేత్రస్థాయి నుంచి పటిష్టం చేసే కార్యక్రమం కొనసాగు తోందని ఎమ్మార్పిఎస్ నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి యాదగిరి మాదిగ అన్నారు. ఇందులో భాగంగానే ఎడపల్లి మండలంలో నూతన కమిటీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మాదిగల హక్కుల కోసం నిరంతర పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఒకప్పుడు మాదిగ సామాజిక వర్గానికి సమాజంలో సరైన గుర్తింపు,గౌరవం లేని పరిస్థితులు ఉండేవని అన్నారు. మాదిగల హక్కులను సాధించడంతో పాటు వారికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఎన్నో సంవత్స రాలుగా చేస్తున్న పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మాదిగల సమస్యలను ప్రభుత్వాలు, ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు ఎమ్మార్పీఎస్ అనేక ఉద్యమాలు నిర్వహించిందని తెలిపారు. మాదిగల హక్కుల పరిరక్షణ,సామాజిక న్యాయం,మాదిగల ఐక్యత కోసం మందకృష్ణ మాదిగ చేస్తున్న కృషి అభినందనీ యమన్నారు. ఆయన చూపిన మార్గంలో నూతన కమిటీ సభ్యులు ముందుకు సాగాలని సూచిం చారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ కార్యకలాపాలను విస్తృతం చేస్తామని తెలిపారు. ప్రజల్లో సామాజిక,రాజకీయ చైతన్యం పెంపొందించేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. పార్టీ సిద్ధాంతాలు,మంద కృష్ణ మాదిగ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని కోరారు. ఎమ్మార్పిఎస్ ఎడపల్లి మండల అధ్యక్షులుగా కొండపాక శివకుమార్,ఉపాధ్య క్షులుగా పురిమేటి సురేష్,సాయిలు,ప్ర పధాన కార్యదర్శి గా గోనె సంజీవ్,అధికార ప్రతినిధిగా పోతనపల్లి ప్రకాష్,తో పాటు ఇతర సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే మహాజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షులుగా ఎర్ర










అబ్రహం,ఉపాధ్యక్షులుగా కొండ్ర పాండు,పోతన్ పల్లి ప్రశాంత్,ప్రధాన కార్యదర్శిగా జంగం ఎల్లయ్య,అధికార ప్రతినిధిగా బత్తుల బాబుతో పాటు ఇతర సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి విచ్చేసిన నాయకులు కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 116 ఫిర్యాదులు

## - అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



**నిజామాబాద్, సెప్టెంబర్ 07 ( ప్రజా గళం )** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 116 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ భుజంగరావు తో పాటు ట్రైనీ కలెక్టర్ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, డీపీఓ శ్రీనివాస్ రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పరాకాష్టకు చేరిన కాంగ్రెస్ ప్రభుత్వ అరాచక పాలన

## - మాజీ మంత్రి, ఎమ్మెల్యే చీర పట్టి లాగడం సిగ్గుచేటు
## - అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల

**నిజామాబాద్, సెప్టెంబర్ 7( మెట్రోన్యూస్ )** తెలంగాణ రాష్ట్రంలో అరాచక పాలన పరాకాష్టకు చేరిందని అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై కొనసాగుతున్న నిరసనల్లో భాగంగా సోమవారం బిగాల గణేష్ గుప్త ఆధ్వర్యంలో నగరంలోని పూలాంగ్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ర్యాలీగా కలెక్టరేట్ కు వెళ్లి జిల్లా ఆదన కలెక్టర్ భుజంగరావుకు వినతి పత్రం అందజేశారు. కలెక్టరేట్ గేటు వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బిగాల గణేష్ గుప్తా మాట్లాడుతూ,అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవర్తించిన తీరు, పోలీసుల ద్వారా చేయించిన భౌతిక దాడులను నిరసిస్తూ కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారెంటీల అమలును కోరుతూ నల్ల టీషర్టులు ధరించి శాంతియుతంగా అసెంబ్లీకి వెళ్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై దౌర్జన్యం చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి చీర పట్టుకుని లాగడం కాంగ్రెస్ ప్రభుత్వ అహంకారానికి, మహిళల పట్ల ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్




ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీ మంత్రులు హరీష్ రావు , జగదీష్ రెడ్డి లతో పాటు పలువురు ఎమ్మెల్యేలను కిందపడేసి, తొక్కి, తీవ్రంగా గాయపరిచారని ఆరోపించారు. మహిళా ప్రజాప్రతినిధిపై జరిగిన దాడికి, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై జరిపిన భౌతిక దాడులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన 420 హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, పాలన చేతకాకపోతే రేవంత్ రెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేసి గద్దె దిగాలని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని, నిరంకుశ పాలన సాగిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సిర్ప రాజు, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ మేయర్ దండు నీతూ కిరణ్, ఠాగూర్ సుజీత్ సింగ్, గాండ్ల లింగం, నవీద్ ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యంతో వ్యక్తి మృతి

## - మృతదేహంతో ఆస్పత్రి ఎదుట
## బంధువుల ఆందోళన

**నిజామాబాద్ సెప్టెంబర్ 7 ( ప్రజాగళం ప్రతినిధి )** జిల్లా కేంద్రంలోని ప్రగతి ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఓ నిండు ప్రాణం బలైంది. కాళ్ళు చేతుల నొప్పులతో ఆసుపత్రికి వచ్చిన వ్యక్తికి వైద్యులు సరైన వాద్యం అందించకపోవడంతో మృతి చెందాడు. వ్యక్తి మృతితో తీవ్ర ఆవేదనకు గురైన బంధువులు మృతదేహంతో ఆస్పత్రి ఎదుట ఆందోళనకు చేపట్టారు. తన తండ్రి మృతికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుని కొడుకు జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. నిజామాబాద్‌లో డా. భరత్, వద్ద చికిత్స పొందిన ఙ. సుదర్శన్ విషయంలో అనుమానాస్పద వైద్య నిర్లక్ష్యం, కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా 10 ఎంజి మత్తు/సెడేటివ్ ఇంజెక్షన్ ఇవ్వడం, సరైన పర్యవేక్షణ లేకపోవడం, అనంతరం రోగి పరిస్థితి విషమించి వెంటిలేటర్‌పైకి వెళ్లిన సంఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవలసిందిగా మృతుడి కొడుకు శ్రీకాంత్ ఫిర్యాదు చేశారు. నిజామాబాద్ జిల్లా పోచంపాడు గ్రామం కు చెందినసుదర్శన్ కు చేతులు, కాళ్లు సరిగా కదలకపోవడంతో వైద్య చికిత్స కోసం గత నెల 31వ తేదీన సాయంత్రం 5 గంటలకు ప్రగతి హాస్పిటల్, నిజామాబాద్‌లో చేర్పించారు. అక్కడ డా. భరత్ పర్యవేక్షణలో చికిత్స అందిం చారు. రో గికి సీటిస్కాన్ నిర్వహించగా, స్కాన్ లో





సాధారణంగానే ఉందని, రోగిని ఒక రోజు పర్యవేక్షణలో ఉంచుతామని వైద్యులు తెలిపారు. తరువాతి రోజు 31 వ తేదీన మధ్యాహ్నం వరకు, రోగి పరిస్థితి మెరుగుపడినట్లు కనిపించింది. రోగి స్వయంగా తాను కోలుకున్నానని, ఇంటికి వెళ్లాలని కుటుంబ సభ్యులకు తెలిపారు. అయితే, డా. భరత్ రోగి ఇంకా ఒక వారం రోజుల పాటు ఆసుపత్రిలోనే ఉండాలని, అనంతరం జనరల్ వార్డుకు పంపిస్తామని కుటుంబ సభ్యులకు తెలిపారు. కానీ మా అనుమతి లేకుండానే మోతాదుకు మించి మత్తు ఇంజక్షన్ ఇవ్వడంతో తన తండ్రి చనిపోయాడని దీనిపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని బాధితులు కోరారు. ఆస్పత్రి ఆందోళనతో వన్ టౌన్ పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళనకారులను సముదాయించే ప్రయత్నం చేశారు.

# హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం....

## - బిఆర్ఎస్ బోధన్ నియోజకవర్గ ఇంచార్జ్
## అయేషా పాతిమా ఆరోపణ....బిఆర్ఎస్ పార్టీ
## నిరస న...ఆర్డీవో కు వినతి పత్రం అందజేత...

**బోధన్ ప్రతినిధి,సెప్టెంబర్ 7: (ప్రజా గళం)**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వ హించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబే ద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం,అక్కడి నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆయేషా ఫాతిమా ఆధ్వర్యంలో నాయకులు ఆర్డీవో విజయకుమారికి వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా బిఆర్ఎస్ ఇంచార్జి ఆయేషా ఫాతిమా మాట్లా డుతూ..తెలంగాణ అభివృద్ధికి మూలస్తంభాలైన వ్యవ స్థలు ధ్వంసమవుతున్నాయని,ప్రజా సమస్యలను ప్రభుత్వం తక్షణమే





పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి రాష్ట్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీంద ర్ యాదవ్ ,నాయకులు సంజీవ్ శ్రీరామ్,నర్సింగ్ రావు, అబ్బన్న,భూమా రెడ్డి,వడ్ల సతీష్,కౌన్సిలర్లు గుమ్ముల అశోక్ రెడ్డి,ముషీర్ భాయ్ ,మోబిన్,అజార్,లక్ష్మి తదిత రులు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ ప్రజావాణి కి 37 ఫిర్యాదులు

## - చట్ట ప్రకారం పరిష్కరించాలని ఆదేశించిన సీపీ సాయి చైతన్య

నిజామాబాద్ క్రైమ్ సెప్టెంబర్ 7( ప్రజా గళం ) నిజామాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్చందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని నిజామాబాద్




పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు.

# వేప ఆకుల నమిలితే శరీరంలో జరిగే మార్పు ఇదే..!



కొన్ని మూలికలు చాలా ప్రభావవంతంగా ఉంటాయి. వాటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఒకేసారి ఎన్నోరకాల వ్యాధులకు చికిత్స చేయడంలో సహాయపడుతుంది. వేప అటువంటి ఆయుర్వేద మూలికలలో ఒకటి. ఇది చర్మం నుండి శరీరం వరకు అనేక ముఖ్యమైన అవయవాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుంది. ఆయుర్వేదం ప్రకారం, ఎండాకాలంలో వేప పువ్వులు తినడం వల్ల శరీరం ప్రశాంతంగా ఉంటుంది. ఈ పువ్వులు పిత్తను శాంతపరుస్తాయని చెబుతారు. ఈ కారణంగా, దక్షిణ భారతదేశంలో వేసవి ప్రారంభంలో వీటిని తింటారు. వేపలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, ఇమ్యునోమోడ్యులేటరీ లక్షణాలు ఉన్నాయి. ఈ మూలిక రక్తాన్ని శుద్ధి చేస్తుంది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. చర్మ ఛాయను మెరుగుపరుస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల కురుపులు, రింగ్‌వా, దురద వంటి చర్మ సమస్యలకు చికిత్స చేయడంలో సహాయపడుతుంది.

వేపను చేదుగా భావిస్తారు. కానీ, ఆయుర్వేదంలో చాలా ప్రయోజనకరమైన ఔషధంగా భావిస్తారు. ఖాళీ కడుపుతో వేప ఆకులను నమలడం ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. వేప ఆకులను నమలడం వల్ల రక్తం శుద్ధి అవుతుంది. చర్మ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. ఇది నోటి కుహరంలోని బ్యాక్టీరియాను చంపి దంతాలు, చిగుళ్ళను బలపరుస్తుంది. వేప తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కడుపులో గ్యాస్, ఆమ్లత్వం తగ్గుతుంది. డయాబెటిస్‌లో రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో ఇది సహాయకరంగా పరిగణించబడుతుంది. వేప ఆకులు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి. దీని రెగ్యులర్ వినియోగం శరీరాన్ని లోపలి నుండి శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. వేప ఆకులను తినడం వల్ల రక్తంలో చక్కెర, రక్తపోటు, కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది.

ఆయుర్వేదంలో వేప ఆకులు, పువ్వుల రసం లేదా కషాయాన్ని రోగనిరోధక శక్తిని పెంచడానికి, దీర్ఘకాలిక వ్యాధులను నివారించడానికి, శరీరాన్ని శుభ్రపరచడానికి క్రమం తప్పకుండా తీసుకుంటారు. వేపను మాత్రమే కాకుండా కలకండతో కలిపి కూడా తీసుకోవడం వల్ల దాని ప్రయోజనాలు పెరుగుతాయి. ఈ రెండు పదార్థాలు శరీరాన్ని చల్లబరుస్తాయి. వేడి సంబంధిత సమస్యలను తగ్గిస్తాయి. అంతర్గత బలహీనతను తగ్గిస్తాయి. ఇది రోగనిరోధక శక్తిని మెరుగుపరిచే, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించే యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటుంది. లేత వేప ఆకులు రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేసే యాంటీమైక్రోబయల్, యాంటీవైరల్, యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి.


## 4-5 కప్పుల కంటే ఎక్కువ టీ తాగుతున్నారా?



చాలా మందికి టీ లేనిది రోజు గడవదు. ఉదయం టీ తాగడంతోనే రోజును ప్రారంభించే వారు చాలా మంది ఉన్నారు. కొందరైతే ఉదయం నాలుగైదు గంటలకే నిద్రలేచి హోటళ్ల వద్దకు వెళ్తుంటారు. అక్కడ టీ తాగితేనే వారికి నమ్మళంగా ఉంటుంది. చాలా మందికి టీ లేనిది రోజు గడవదు. ఉదయం టీ తాగడంతోనే రోజును ప్రారంభించే వారు చాలా మంది ఉన్నారు. కొందరైతే ఉదయం నాలుగైదు గంటలకే నిద్రలేచి హోటళ్ల వద్దకు వెళ్తుంటారు. అక్కడ టీ తాగితేనే వారికి నమ్మళంగా ఉంటుంది.టీని మితంగా తాగడం వల్ల మీరు ఉత్సాహంగా ఉంటారు. టీలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది మిమ్మల్ని బద్ధకంగా భావిస్తుంది. కానీ కొంతమందికి ప్రతి రెండు, మూడు గంటలకోసారి టీ అవసరం.

## భోజనం తర్వాత తాంబూలం అలవాటు ఉందా?

పూజ అయినా, వివాహ వేడుక అయినా లేదా మరే ఇతర వేడుక అయినా ప్రతి శుభకార్యలోనూ తమలపాకులు తప్పనిసరిగా ఉండాల్సిందే. వీటికి మతపరమైన ప్రాముఖ్యతతో పాటు ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. తమలపాకులలో సహజంగా యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు.. భారతీయ సంస్కృతిలో తమలపాకులకు విశేష ప్రాముఖ్యత ఉంది. పూజ అయినా, వివాహ వేడుక అయినా లేదా మరే ఇతర వేడుక అయినా ప్రతి శుభకార్యలోనూ తమలపాకులు తప్పనిసరిగా ఉండాల్సిందే. వీటికి మతపరమైన ప్రాముఖ్యతతో పాటు ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. తమలపాకులలో సహజంగా యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను నిర్వహించడానికి, దుర్వాసనను తొలగించడానికి, శరీరాన్ని నిర్విషీకరణ చేయడానికి సహాయపడతాయి. అందుకే ఇంట్లో పెద్ద వాళ్లు భోజనం తర్వాత తమలపాకులను నమలుతారు. తమలపాకులలో ఉండే పోషకాలు జీర్ణక్రియకు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. వీటిని తినడం వల్ల జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అజీర్ణం, గ్యాస్, మలబద్ధకం, ఉబ్బరం, ఆమ్లత్వం వంటి సమస్యల నుండి బయటపడటానికి కూడా ఇది సహాయపడుతుంది. ప్రతిరోజూ భోజనం తర్వాత తమలపాకు తినడం వల్ల మానసిక స్థితి మెరుగుపడుతుంది. ఇది మీ మనసును ప్రశాంతంగా ఉంచి మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. భోజనం తర్వాత తమలపాకు తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. ఇది డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అల్సర్ వంటి తీవ్రమైన సమస్యల నుంచి మిమ్మల్ని రక్షిస్తుంది.



నోటి దుర్వాసన అనేది చాలా మంది ఎదుర్కొనే ఒక సాధారణ సమస్య. తమలపాకులను నమలడం వల్ల దుర్వాసన తొలగిపోతుంది. దీని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు నోటిలో దుర్వాసనకు ప్రధాన కారణమైన హానికరమైన బ్యాక్టీరియా పెరుగుదలను తగ్గిస్తాయి. ఇది అద్భుతమైన సహజ మౌత్ ఫ్రెషనర్‌గా పనిచేస్తుంది.పంటి నొప్పి, చిగుళ్ళలో రక్తస్రావం వంటి సమస్యలకు తమలపాకులు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. తమలపాకులలో విటమిన్ సి ఉంటుంది. ఉదయం ఖాళీ కడుపుతో నమలడం వల్ల చిగుళ్ళు బలపడతాయి. దంత సమస్యలు తొలగిపోతాయి. తమలపాకులలో టానిన్లు, ప్రొపేన్ ఉంటాయి. ఇవి శరీరం నుంచి విషాన్ని తొలగించి ఆరోగ్యకరమైన శరీరాన్ని నిర్వహించడంలో సహాయపడతాయి.

## మహిళలకు ఈ నీరు ఒక వరం



మెంతులను కేవలం పోపు దినుసులగానే కాకుండా ఒక సూపర్ ఫుడ్‌గా పరిగణించాలి. ఇందులో శరీరానికి అవసరమైన ఫైబర్, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, విటమిన్ ః6 శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి.నానబెట్టిన మెంతులు ఎందుకు?: శాస్త్రీయ అధ్యయనాల ప్రకారం.. మెంతుల్లోని సాపోనిన్లు, ఫినోలిక్ సమ్మేళనాలు శరీరంలోని వాపును తగ్గించడంలో కీలకంగా పనిచేస్తాయి.రాత్రంతా మెంతి గింజలను నీటిలో నానబెట్టి, ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఆ నీటిని తాగి, గింజలను నమలడం వల్ల పోషకాలు నేరుగా రక్తంలోకి చేరుతాయి.గుండె - జీర్ణక్రియ: చెడు కొలెస్ట్రాల్ తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ పెంచడంలో మెంతులు సహాయపడతాయి. ఇది ధమనులలో అడ్డంకులను తొలగించి గుండెను పదిలంగా ఉంచుతుంది. అంతేకాకుండా మెంతి నీరు తాగడం వల్ల గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు దూరమవుతాయి.

## దక్షిణాదిలో సమయం ఇచ్చేవారు కాదు...



మిల్కీ బ్యూటీ తమన్నా తన సినీ ప్రయాణంపై ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. డ్యాన్స్ అనేది తాను సాధన చేసి నేర్చుకున్నది కాదని, దక్షిణాది చిత్ర పరిశ్రమలో నెట్టుకురావడానికి అదొక ఆయుధంగా మారిందని ఆమె తెలిపారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడారు. దక్షిణాది సినిమాల్లో భారీ పాటల చిత్రీకరణకు తనకు సమయం దొరికేది కాదని తెలిపారు."నేనెప్పుడూ క్లాసికల్ డ్యాన్స్ నేర్చుకోలేదు. దానికోసం ఎలాంటి సాధనా చేయలేదు. నేను టీనేజ్‌లో దక్షిణాది చిత్రాల్లో నటిస్తున్నప్పుడు పాటల చిత్రీకరణకు సమయం ఇచ్చేవారు కాదు. భారీ సెట్స్ వేసి వందలాది మంది నాకోసం ఎదురుచూస్తూ ఉండేవారు. ఆ సమయంలో భయపడేందుకు కూడా నాకు తీరిక కూడా ఉండేది కాదు. అప్పటికప్పుడు డ్యాన్స్ నేర్చుకుని స్టెప్పులు వేసేదాన్ని. నాకు డ్యాన్స్ అలా వచ్చిందే. ప్రత్యేకంగా నేను శిక్షణ తీసుకోలేదు'' అని గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్‌లో రాబోతున్న ఓ సిరీస్‌లోని 'గఫూర్' పాట కోసం తమన్నా పనిచేశారు. అదే సమయంలో 'రేంజర్' చిత్రంలోనూ నటించారు. రెండు ప్రాజెక్టుల మధ్య తాను పడిన కష్టాన్ని ఆమె ఈ సందర్భంగా పంచుకున్నారు. "ఆ సమయంలో నాకు రోజుకు కేవలం ఆరు గంటల నిద్రే ఉండేది. 'రేంజర్' పాట షూటింగ్ ముగించుకుని వెంటనే 'గఫూర్' పాటకు వెళ్లేదాన్ని. కనీసం రిహార్సల్స్ చేయడానికి కూడా సమయం ఉండేది కాదు. నటనకు ప్రాధాన్యం ఇచ్చే వారు వేరు, డ్యాన్స్ చేసే వారు వేరు అనే అనవసరమైన విభజన ఇప్పుడు ఇండస్ట్రీలో కనిపిస్తోంది. మాధురి దీక్షిత్, శ్రీదేవి, రేఖ లాంటి దిగ్గజ నటీమణులు అద్భుతమైన నటనతో పాటు డ్యాన్స్‌తోనూ మెప్పించారు. నటన, డ్యాన్స్ అనేవి ఒకదానికొకటి తోడుగా ఉండాలి తప్ప, రెండింటినీ వేర్వేరు కోణాల్లో చూడకూడదు. తాత్కాలిక విజయాల కంటే శాశ్వతంగా నిలిచిపోయే మంచి పాత్రలు చేయడమే నా లక్ష్యం.

## దేవుడు కావాలనే ఇలా చేశాడు.. గాయం తర్వాత రష్మిక పోస్ట్

ఇటీవల మైసా సినిమాలో డ్యాన్స్ సీక్వెన్స్ చిత్రీకరిస్తుండగా తీవ్రంగా గాయపడింది హీరోయిన్ రష్మిక మందన్న. ఆమె 6 వారాల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. వైద్యుల సూచన మేరకు రశ్మిక బెడ్ రెస్ట్ తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఇన్‌స్టా వేదికగా తన కాలి గాయంపై స్పందించింది. 'గాయాలు అవ్వడం నాకు చాలా చిరాకు తెప్పిస్తుంది.

ఈ గాయం గురించి ఎవరికి తెలియకూడదు అనుకున్నా కానీ తెలిసిపోయింది. నాకు ఇలాంటి గాయం కావడం ఇది మూడవసారి. తుంటికి కాలుని కలిపే టెండన్స్ ఒక్కో వైపు నాలుగు ఉంటాయి. నా కుడి తుంటిలోని ఒక టెండెన్ ఊడిపోయింది. నేను కాలు పైకి ఎత్తాలి అంటే అది మళ్లీ అతుక్కోవాలి.

మైసా సినిమా కోసం డాన్స్ షూట్ చేస్తున్నప్పుడు ఈ ప్రమాదం జరిగింది. నేను చేస్తున్న సినిమాల్లో మైసా అత్యంత కష్టమైన సినిమా. నేను విశ్రాంతి తీసుకోవడానికే దేవుడు ఈ గాయం బారిన పడేలా చేశాడని భావిస్తున్నా' అని అన్నారు. కాగా.. ప్రస్తుతం రష్మిక రణబాలి, మైసా సినిమా షూటింగ్స్‌లో పాల్గొంటున్నారు. వీటితో పాటు మరో రెండు భారీ చిత్రాల్లో నటిస్తున్నారు.



## హీరోగా మారిన మరో యంగ్ నిర్మాత...




యంగ్ టాలెంటెడ్ హీరో, ప్యాషనేట్ ప్రొడ్యూసర్ రాకేష్ వర్రే నటిస్తున్న లేటెస్ట్ మూవీ సినిమా "మాయలేడి". ఇందులో రాకేష్ వర్రే హీరోగా నటిస్తూ క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. రాకేష్ వర్రే గతంలో క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎవరికీ చెప్పొద్దు, పేకమేడలు వంటి కంటెంట్ ఓరియెంటెడ్ మూవీస్ నిర్మించి అందరి ప్రశంసలు పొందారు. ఇప్పుడు 'మాయలేడి'తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అయ్యారు. ఈ సినిమాకు ప్రశంకర్ దర్శకత్వం వహిస్తుండగా.. మధుమిత సర్కార్ హీరోయిన్‌గా నటిస్తోంది. త్వరలోనే ఈ సినిమాను గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురాబోతుండగా.. తాజాగా సినిమా గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. గ్లింప్స్ చూసినట్లు అయితే.. 'హీరోయిన్ గురించి తెలుసుకున్నా కొద్దీ ఆమె పట్ల హీరోలో మరింత ఆసక్తి పెరుగుతుంటుంది.

## ది వన్ రూల్ వచ్చేసింది.. మూడో సాంగ్ రిలీజ్ చేసిన సూర్య




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య.. ప్రజెంట్ 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమాతో బిజీగా ఉన్నాడు. వెంకీ అట్లూరి దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌పై సూర్య దేవర నాగవంశీ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మలయాళ కుట్టి మమిత బైజు హీరోయిన్‌గా నటిస్తుండగా.. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్‌కు సిద్ధం అవుతుండగా.. ప్రమోషనల్ కంటెంట్‌తో సినిమాను మరింతగా ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. అంతే కాకోలీవుడ్ స్టార్ హీరో సూర్య.. ప్రజెంట్ 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమాతో బిజీగా ఉన్నాడు.కుండా.. ఇప్పటికే మ్యూజికల్ జర్నీ స్టార్ట్ చేసి రెండు, మూడు సాంగ్స్ సైతం రిలీజ్ చెయ్యగా.. తాజాగా మూడో సింగిల్ రిలీజ్ చేశాడు సూర్య. ఈ మేరకు 'ది వన్ రూల్' అనే పోస్టర్‌ను షేర్ చేసి సినిమాపై మరిన్ని అంచనాలు పెంచేశారు.

## డీప్ ఫేక్‌కు గురైన మృణాల్ ఠాకూర్...



సాంకేతిక ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మానవ జీవితాన్ని వేగంగా మార్చేస్తుందనడంలో అతిశయోక్తి లేదు. వైద్యం, విద్య, సమాచార రంగాలు, సినిమా పరిశ్రమ వరకు అన్ని రంగాల్లో ఏఐ వాడకం విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా సినిమా సెలబ్రిటీల ఫోటోలు, వీడియోలను మార్చి డీప్‌ఫేక్స్ క్రియేట్ చేయడం ఎక్కువైపోయింది. తమ పేరును, రూపాన్ని కాపాడుకోవడానికి ఇప్పటికే చాలామంది హీరోహీరోయిన్లు కోర్టులకు వెళ్లారు. ఇప్పుడు అదే బాటలో యంగ్ బ్యూటీ మృణాళ్ ఠాకూర్ కూడా తన డీప్‌ఫేక్స్ తయారు చేస్తున్న వారిపై తీవ్రంగా మండిపడ్డారు. ఎవరి అనుమతి తీసుకోకుండా ఇతరుల రూపాన్ని ఏఐ ద్వారా వాడటం చట్టరీత్యా నేరమని, ఇలాంటి పనులను అస్సలు ఒప్పుకోలేమని మృణాళ్ తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా స్పష్టం చేశారు. తన రూపాన్ని వాడుతూ డీప్‌ఫేక్ వీడియోలు చేయడం లేదా వాటిని సోషల్ మీడియాలో షేర్ చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. వెంటనే ఈ పనులను ఆపేయాలని, దీన్ని ఒక వార్నింగ్‌గా తీసుకోవాలని ఆమె సూచించారు. ఇకపైనా తన పేరును, రూపాన్ని తప్పుగా వాడితే కచ్చితంగా లీగల్ యాక్షన్ తీసుకుంటానని చాలా ఘాటుగా హెచ్చరించారు.

మృణాల్‌తో పాటు గతంలో రష్మిక మందన్న నకిలీ వీడియో వైరల్ అయినప్పుడు దేశవ్యాప్తంగా పెద్ద వివాదం నడిచింది. ఆ తర్వాత అక్షయ్ కుమార్, వరుణ్ ధావన్, అనిల్ కపూర్, శిల్పా శెట్టి, కార్తీక్ ఆర్యన్, నాగచైతన్య, చిరంజీవి, శృతిహాసన్ వంటి చాలామంది స్టార్లు తమ ముఖాన్ని, వాయిస్‌ను అనుమతి లేకుండా వాడకుండా ఉండేందుకు కోర్టులను ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఇక మృణాళ్ సినిమాల విషయానికి వస్తే..

ఇటీవల 'డెకాయిట్', 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' చిత్రాలతో అలరించిన ఆమె, ప్రస్తుతం డైరెక్టర్ అట్లీ తీస్తున్న భారీ సినిమా 'రాకా'లో నటిస్తున్నట్లు టాక్. అల్లు అర్జున్, దీపికా పదుకోన్, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని ఏకంగా రూ.1000 కోట్ల బడ్జెట్‌తో నిర్మిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.

Printed, Published, and Owned by KOKKU RAVI KUMAR Editor: KOKKU RAVI KUMAR, Praja Galam Telugu Daily, C/O: Lazaras, Flat No: 206, 2nd Floor, Produturi Apartment, Road No: 11, Gangasthan Phase-2, Goopanpally, PO:Nizamabad Rs, DIST: Nizamabad, Telanagana-503003. Printed at: Swetha Offset printers, H. No: 2-10-91 & 92, Weekly Bazar, Boi gally, Nizamabad, Telanagan-503001 Email: info.krknews.ravi@gmail.com